

3 లో

లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో ఘనంగా ఎల్లో డే వేడుకలు

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :240 సంపాదకులు: కలిచేటి వెంకయ్య ఆదివారం 26 జులై 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad



# మీ ఆరోగ్యం... మీ బాధ్యత

సంజీవనిని సద్వినియోగం చేసుకోండి - ప్రజారోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు నుంచి సంజీవని

ప్రజారోగ్యం-ప్రజా సంక్షేమం-అభివృద్ధి కూటమి ప్రభుత్వ బాధ్యత

గొడ్డలి పార్టీ నేతలు పగటి వేషగాళ్లు-ఒక్క ఎకరాకు నీరివ్వలేదు... ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు

ఆస్పరిలో సంజీవని కార్యక్రమం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

కర్నూలు జిల్లా/ఆలూరు, జూలై 25: ప్రజారోగ్యం కోసమే సంజీవని పథకాన్ని అందిస్తున్నామని...ఆగస్టు నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మీ ఆరోగ్యం... మీ చేతుల్లో ఉంటుందని... ప్రభుత్వం అందించే సంజీవని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరిలో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం సాంకేతికతను జోడిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న సంజీవని ప్రాజెక్ట్ ప్రత్యేకతలను సీఎం చంద్రబాబు ప్రజలకు వివరించారు.







## సీజేపీ నిరసనలే లక్ష్యంగా పాక్ కుట్ర..

480 ఖాతాలపై ఢిల్లీ పోలీసుల వేటు

సీజేపీ నిరసనలే లక్ష్యంగా పాకిస్థాన్ ఫేక్ ప్రచారం

పాక్ సంబంధిత ఖాతాలను బ్లాక్ చేసిన ఢిల్లీ పోలీసులు

ఏఐ, డీప్‌ఫేక్ వీడియోలతో తప్పుడు సమాచారం వ్యాప్తి

వివరాలు 2 లో

## 80 ప్రభుత్వాసుపత్రుల్లో కలుషిత నీటి శుద్ధి ప్లాంట్లు

రూ.83 కోట్ల వ్యయం అంచనా

బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ నియమాల ప్రకారం జరగాలి

ఆసుపత్రుల్లో ఇన్ఫెక్షన్ నిరోధానికి రద్దీని తగ్గించాలి

మెరుగైన ఆసుపత్రుల నిర్వహణ కోసం పలు ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్య శాఖ మంత్రి




**అమరావతి, సింధూరదర్శిని:** ప్రభుత్వాసుపత్రుల్లో జీవ వైద్య వ్యర్థాల నిర్వహణ( బయో మెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్), కలుషిత నీటి శుద్ధీకరణ పూర్తిగా చట్టాలు, నియమాలకు అనుగుణంగా జరగాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రమైన వాతావరణానికి కీలకమైన ఈ అంశాలపై ఉన్నతాధికారులు, నిపుణులతో శుక్రవారం సాయంత్రం మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ విషయాలకు సంబంధించి చట్ట ప్రమాణాలు, అమలులో వ్యత్యాసంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. లోపాలను సవరించడానికి ప్రణాళికలను రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

**జీవ వ్యర్థాల నిర్వహణ**

నెత్తురు, చీముతో కూడిన బ్యాండేజీలు, వాడిన ఇంజక్షన్ సూదులు, పదునైన బ్లేడులు, తొలగించబడిన కణ భాగాలు మరియు అవయవాలు, కాలం చెల్లిన మందులు, వైద్య పరికరాలను జీవ వ్యర్థాలుగా పిలుస్తారు. ప్రతి ఒక్క బెడ్ (పడకకు) మిగతా 2లో...

## స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి..

పవన్ కల్యాణ్ సీరియస్

ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించేవారిని ఉపేక్షించబోమని పవన్ హెచ్చరిక

కడప జిల్లాలో రూ.1.5 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగల స్వాధీనం

స్మగ్లర్లకు సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్

అధికారి పాత్రపై లోతైన విచారణకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం

ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సూచన



**అమరావతి, సింధూరదర్శిని:** ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే వారు ఎవరైనా సరే, ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉన్నట్లు తేలితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు 'ఆపరేషన్ అరణ్య'ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని ఆయన తెలిపారు. మిగతా 2లో...

## బీమా బకాయిల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఖరీఫ్-2024 పంటల బీమా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లోకి: మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి



**అమరావతి, సింధూరదర్శిని:** వైసీపీ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 1,900 కోట్ల పంటల బీమా ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడతలవారీగా చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వానికి హామీ ఇవ్వడంతో ఖరీఫ్-2024 పంటల బీమా బకాయిలను విడుదల చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఇటీవల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించి, పెండింగ్ బీమా నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన నేపథ్యంలో కేంద్రం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. కేంద్రం నుంచి ఖరీఫ్-2024 పంటల బీమా నిధులు విడుదలైన వెంటనే అర్హత కలిగిన రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మిగతా 2లో...

## కేంద్ర మంత్రి పదవికి రాజీనామా.. 'ఎక్స్' బయో మార్చేసిన ధర్మేంద్ర ప్రధాన్

-కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

-కొద్ది గంటల్లోనే 'ఎక్స్' బయో నుంచి 'కేంద్ర మంత్రి' హోదా తొలగింపు

-నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కీలక నిర్ణయం

-దేశ వ్యతిరేక శక్తులు లబ్ధి పొందకుండా ఉండేందుకేనని వెల్లడి



**న్యూఢిల్లీ:** నీట్ పేపర్ లీకేజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన కొద్ది గంటల్లోనే ఆయన తన 'ఎక్స్' ఖాతా బయోలో మార్పులు చేశారు. తన ప్రొఫైల్ నుంచి "కేంద్ర విద్యాశాఖ మంత్రి" అనే హోదాను తొలగించి, ప్రస్తుతం తనను "సంబల్‌పూర్ ఎంపీ"గా పేర్కొన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తగా తన వివరాలను యథాతథంగా కొనసాగించారు. దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీ, విద్యా వ్యవస్థలోని అవకతవకలపై విద్యార్థులు నుంచి వెల్లువెత్తుతున్న నిరసనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజీనామాకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన దేశ వ్యతిరేక శక్తులు ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా చేసుకుని గందరగోళం సృష్టించకుండా నిరోధించేందుకే తాను పదవి నుంచి మిగతా 2లో...

## అరుణాచలంలో విషాదం..

మోక్షమార్గంలో ఇరుక్కుని ఏపీకి చెందిన భక్తుడు మృతి



**అరుణాచలం, సింధూరదర్శిని:** తమిళనాడులోని ప్రసిద్ధ అరుణాచలేశ్వర గిరిప్రదక్షిణ మార్గంలో ఉన్న ఇడుక్కు పిల్లయ్యార్ మోక్ష మార్గం లో ఇరుక్కుపోయిన ఆంధ్రప్రదేశకు చెందిన ఓ భక్తుడు ఊపిరాడక మృతి మిగతా 2లో...

# సీజేపీ నిరసనలే లక్ష్యంగా పాక్ కుట్ర



**న్యూఢిల్లీ:** జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న 480 సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేసినట్లు ఢిల్లీ పోలీసులు శనివారం వెల్లడించారు. ఈ ఖాతాలన్నింటికీ పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఈ ఆందోళనలపై కృత్రిమ మేధ (ఏఐ)తో రూపొందించిన వీడియోలు, డీప్‌ఫేక్‌లు, ఎడిట్ చేసిన క్లిప్పింగ్‌లు మరియు నకిలీ పోస్టుల ద్వారా ఒక ప్రణాళికాబద్ధమైన దుష్ప్రచారం జరుగుతోందని సీనియర్ అధికారులు మీడియాకు వివరించారు. ఇటువంటి తప్పుడు సమాచారంతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం జరుగుతోందని వారు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఏఐ, డీప్‌ఫేక్ మరియు ఇతర తప్పుడు పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమాచారంలోని నిజానిజాలను గుర్తించాలని పోలీసులు కోరారు. ఏదైనా పోస్ట్, వీడియో లేదా ఫొటోను విశ్వసించే ముందు, షేర్ చేసే ముందు దాని ప్రామాణికతను నిర్ధారించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వద్ద నిరసనకారులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతోందంటూ విపక్ష నాయకులు చేసిన ఆరోపణలను పోలీసులు ఈ సందర్భంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును తాము ఎల్లప్పుడూ గౌరవిస్తామని వారు స్పష్టం చేశారు.

# అరుణాచలంలో విషాదం..

(మొదటిపేజీ తరువాయి)

చెందాడు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన మణికుమార్ (36) తన కుటుంబ సభ్యులతో కలిసి తిరువణ్ణామలైలోని శ్రీఉన్నాములయ్యమ్మన్ సమేత అరుణా చలేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి వెళ్లాడు. అనంతరం రాత్రి సుమారు 11 గంటల సమయంలో గిరిప్రదక్షిణ మార్గంలో ఉన్న ఇడుక్కు పిల్లయ్యార్ ఆలయానికి చేరుకున్నాడు. దీన్ని మన తెలుగువారు మోక్ష మార్గం అని పిలుస్తారు. గుహ ఆకారంలో ఉండే ఈ ఆలయంలో భక్తులు వెనుక ద్వారం నుంచి పడుకుని లోపలికి వెళ్లి, ఇరుకైన మార్గంలో పాకుతూ ముందువైపు ద్వారం గుండా బయటకు వస్తుంటారు. అయితే మణికుమార్ శరీరాకృతి లావుగా ఉండటంతో గుహ మధ్యలోనే ఇరుక్కుపోయాడు. కుటుంబ సభ్యులు, ఇతర భక్తులు బయటకు తీసేందుకు ప్రయత్నించినా సాధ్యపడలేదు. దీంతో ఆయనకు ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కొంతసేపటి తర్వాత ఇతర భక్తులు తీవ్రంగా శ్రమించి ఆయనను గుహ నుంచి బయటకు తీసి 108 అంబులెన్స్లో తిరువణ్ణామలై ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి

(మొదటిపేజీ తరువాయి)

కడప జిల్లా అవధూత కాశినాయన మండలంలో శనివారం రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై ఆయన అటవీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతో పాటు వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు.

శనివారం తెల్లవారుజామున వరికుంట్ల గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బృందానికి అందిన కచ్చితమైన సమాచారంతో వాహనాలను తనిఖీ చేశారు. ఇంటి సామాగ్రి ముసుగులో బొలెరో మ్యాక్స్ ట్రక్కులో దుంగలను తరలిస్తున్న హర్యానాకు చెందిన సన్నీ, రమేశ్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వారి నుంచి వాహనాన్ని, దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో భాగంగా, జ్యోతి ఫారెస్ట్ బీట్‌లో పనిచేస్తున్న బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు ఈ ముఠాకు సహకరిస్తున్నట్లు తేలడంతో అతడిని కూడా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వెనుక బెంగళూరు, హర్యానా, కోల్‌కతా కేంద్రాలుగా పనిచేస్తున్న ప్రధాన సూత్రధారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రధాన సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడి పాత్రపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు.

# కేంద్ర మంత్రి పదవికి రాజీనామా.. 'ఎక్స్' బయో మార్చేసిన ధర్మేంద్ర ప్రధాన్

(మొదటిపేజీ తరువాయి)

వైదొలగినట్లు వెల్లడించారు. మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు అంగీకరించిన ఆయన, బాధ్యత వహించేందుకు తాను ఎన్నడూ వెనుకాడబోనని స్పష్టం చేశారు. "పరీక్ష మాఫియా కారణంగా ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థి నష్టపోకూడదని, ఎవరికీ అన్యాయం జరగకూడదన్నదే నా సంకల్పం" అని పేర్కొన్నారు. గత పది రోజులుగా చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా కలిచివేశాయని, ఇది కేవలం వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని ఆయన వివరించారు.

# బీమా బకాయిల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

పేరుకుపోయిన సమస్యలకు కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కారం చూపుతూ, రైతులకు అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించి బీమా నిధుల విడుదలకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# మీ ఆరోగ్యం... మీ బాధ్యత



(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విద్య, వైద్యం మీదే ప్రతి కుటుంబం అత్యధికంగా ఖర్చు చేస్తున్న పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వమే తీసుకునేలా సంజీవని ప్రాజెక్టును రూపొందించామని సీఎం తెలిపారు. ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు కానున్న ఈ కార్యక్రమంలో ప్రతి వ్యక్తికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి.. కుటుంబ సభ్యులందరికీ ఆభా హెల్త్ ఐడీలు జారీ చేస్తామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదికపై అనుసంధానం చేస్తామని వివరించారు.

### ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ ఇదే సంజీవని విధానం

ప్రజలు అనారోగ్యానికి గురైన తర్వాత చికిత్స ఇవ్వడమే కాదు.. వ్యాధులు రాక ముందే గుర్తించడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, అవసరమైనప్పుడు సమర్థవంతమైన వైద్యం అందించడమే సంజీవని లక్ష్యమని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 80 లక్షల మంది తీవ్ర వ్యాధులతో బాధపడుతున్నట్లు నివేదికలు వచ్చాయని.. అలాంటి పరిస్థితులను తగ్గించేందుకు ఈ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, మాతా-శిశు ఆరోగ్యం, బాలల ఆరోగ్య పరీక్షలు, 108 అత్యవసర సేవలు, 104 మొబైల్ మెడికల్ యూనిట్లు, ఈ-ఔషధి, ల్యాబ్ సేవలను ఒకే డిజిటల్ వ్యవస్థలోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ ఆధారిత వైద్య సహాయం, టెలీమెడిసిన్, రిమోట్ కేర్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్, డిజిటల్ నర్వ్ సెంటర్లను సంజీవనిలో భాగం చేస్తామని సీఎం తెలిపారు. సంజీవని సిటిజన్ వెల్‌నెస్ యాప్ ద్వారా ప్రజలు వైద్యుల అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవడంతో పాటు తమ ఆరోగ్య రికార్డులను ఎప్పుడైనా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేయడం ఒక్కటే సరిపోదని.. ప్రజల్లో కూడా ఆరోగ్య చైతన్యం పెరగాలని సీఎం సూచించారు. మంచి ఆహారం, యోగా, ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన కుటుంబం.. ఆరోగ్యవంతమైన గ్రామం.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

### సంక్షేమం నుంచి సౌర విద్యుత్ వరకు.. ప్రతీ కుటుంబానికి అండగా ప్రభుత్వం

ప్రజారోగ్యంతో పాటు సంక్షేమానికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందిస్తూ పేదలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని.. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20 వేల సాయం అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి మద్దతు, స్త్రీశక్తి ద్వారా మహిళల సాధికారత, దీపం-2.0 ద్వారా గ్యాస్ సబ్సిడీ, ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల్లో గందరగోళం సృష్టించి వివాదాలకు కారణమయ్యారని సీఎం విమర్శించారు. రీసర్వే ద్వారా అన్ని భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరుస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా 9వ తేదీన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తూ ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని.. వచ్చే ఏడాది మార్చి నాటికి రీసర్వే పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2028 నాటికి కడప స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం చెప్పారు. హీరో మోటార్స్, ఎల్‌జీ, దాల్మియా వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని.. రూ.1 లక్ష కోట్ల ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను ఉద్యాన, పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కర్నూలు-బళ్లారి రైల్వే లైన్‌కు కేంద్రం ముందుకు రావడం సంతోషకరమన్నారు.

### వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గిన నేపథ్యంలో రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జల ధార కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు పెంచే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. వేదవతి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మూడు ఏళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని తెలిపారు. కర్నూలు జిల్లాలో రూ.1,768 కోట్లతో వేదవతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు పైసా ఖర్చు పెట్టలేదని.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. ఒక్క ఎకరాకు కొత్తగా నీళ్లు ఇవ్వలేదని.. ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. డ్రిప్ సబ్సిడీలు ఎత్తేసినవారే ఇప్పుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నం పెడుతుంటే గత పాలకులు సహించలేకపోయారని... గత పాలకులు రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను ధ్వంసం చేశారని గుర్తు చేశారు. గొడ్డలి పార్టీ నేతలను.. వారు చేసే మోసపూరిత రాజకీయాలను విశ్వసించవద్దని ముఖ్యమంత్రి కోరారు.

### పరదాలు కట్టడం లేదు... చెట్లు నరకడం లేదు

సంజీవని కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ అనంతరం అదే వేదిక మీద నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా అధికార యంత్రాంగం పనితీరును సమీక్షించారు. శాఖల మంచి పనితీరు కనపరిచిన అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పం తీసుకుని పనిచేస్తున్నామని క్షేత్ర స్థాయి వరకూ అంతా సమర్థంగా పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలమని అన్నారు. ఇప్పటి వరకు తాను 50 బహిరంగ సభల్లో ఇదే విధంగా అధికారులు, ఉద్యోగుల పనితీరును ప్రజలకు వివరించానని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధికార యంత్రాంగంతో ముఖ్యమంత్రి గ్రూప్ ఫొటో దిగారు. కర్నూలు జిల్లాలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.197 కోట్ల చెక్కును అందజేశారు. ప్రసంగిస్తున్న సమయంలో వినతిపత్రాలు ఇచ్చేందుకు కొందరు ప్రయత్నించటంతో సభ ముగిసిన అనంతరం వాటిని తీసుకుంటానని సీఎం వారికి వివరించారు. తాను ప్రజలందరినీ కలుస్తానని.. గత పాలకుల లాగా పరదాలు కట్టుకుని తిరగటం లేదని, చెట్లను నరికించి సమావేశాలు పెట్టటం లేదని సీఎం వ్యాఖ్యానించారు. సీఎం అంటే సచివాలయంలో కూర్చునే చీఫ్ మినిస్టర్ మాత్రమే కాదని.. ప్రజల మధ్య ఉండే కామన్ మ్యాన్ అని చెప్పారు. అందుకే ప్రతి నెలా ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటూ... వాటికి పరిష్కారంగా ప్రజా విధానాలు రూపొందిస్తున్నామని సీఎం వెల్లడించారు.

ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, స్థానిక కూటమి పార్టీల నేతలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 80 ప్రభుత్వాసుపత్రుల్లో కలుషిత నీటి శుద్ధి ప్లాంట్లు

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు రోజుకు 400 గ్రాముల బయో మెడికల్ వేస్ట్ వస్తుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో 13 లక్షల కిలోల వ్యర్థాలు వెలువడుతున్నట్లు అంచనా. వీటిని నియమాల మేరకు సమీకరించి, వేరుచేసి, నిర్వీర్యం చేయాల్సి ఉంటుంది.

వ్యర్థాల నిర్వహణలో కొన్ని లోపాలు జరుగుతున్నట్లు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గమనించారు. ఈ వ్యర్థాలను నిర్ణీత సమయంలో ఎప్పటికప్పుడు సేకరించి, వేరుచేసి, నిర్దేశాల ప్రకారం వివిధ రకాల సంచుల్లో రవాణా చేసి తరలించాలని, ఇందుకోసం ఆసపత్రుల వారీగా పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ ప్రక్రియ అంతా సీసీ టీవీల్లో నమోదయ్యేలా చూడాలని, బార్ కోడింగ్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు.

### కలుషిత జలాల శుద్ధికి 80 ప్లాంట్లు

బోధానాసుపత్రులు, సెకండరీ ఆసుపత్రుల్లో నిర్దేశించిన ప్రమాణాల మేరకు కలుషిత జలాల శుద్ధి జరగకపోవడంపై మంత్రి అసంతృప్తిని వ్యక్తం చేశారు. సెకండరీ ఆసుపత్రుల్లో కేవలం నూజివీడు మరియు బనగానపల్లి ఏరియా ఆసుపత్రుల్లో మాత్రమే కలుషిత నీటి జలాల శుద్ధి ప్లాంట్లు( సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్) ఉన్నట్లు మంత్రి దృష్టికొచ్చింది. 40 బోధన మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో 17 చోట్ల ఎస్‌టీపీలు లేవు. ఈ పరిస్థితి ఆమోదయోగ్యం కాదని, వెంటనే సవరణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్(డిఎంఈ) పరిధిలోని 17 బోధన మరియు స్పెషాలిటీ ఆసుపత్రులు, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్(డిఎస్‌హెచ్) పరిధిలోని మొత్తం 54 ఏరియా మరియు 9 జిల్లా ఆసుపత్రుల్లో వెంటనే ఎస్‌టీపీలను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ 80 ఆసుపత్రుల్లో ఎస్‌టీపీల ఏర్పాటుకు రూ. 83 కోట్లు ఖర్చవుతుందని అధికారులు తెలిపారు. 10 నెలల్లో నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ ప్లాంట్ల స్థాపనతో ఆయా ఆసుపత్రుల సేవల నాణ్యత రేటింగ్ పెరుగుతుంది.

### ఆసుపత్రుల్లో అనవసర తాకిడిని కట్టడి చేయాలి

జన సమ్మర్ధం ఎక్కువగా ఉంటే వ్యాధుల సంక్రమణ (ఇన్ఫెక్షన్) ఎక్కువగా జరిగే అవకాశమున్నందున ప్రభుత్వాసుపత్రుల్లో అనవసర తాకిడిని తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మొదటి దశలో ఐసియు, ఇతర వార్డుల్లో రద్దీని తగ్గించేలా చర్యలు ప్రారంభించాలని నిర్ణయించారు. నియమాల మేరకు నిర్ణీత వేళల్లో మాత్రమే సహాయకులు, సందర్శకులు ఉండేలా అనుమతించాలని, ఎటువంటి సిఫారసులను అంగీకరించవద్దని మంత్రి స్పష్టం చేశారు. ఈ దిశగా...అనంతపురము, విజయవాడ, శ్రీకాకుళం బోధానాసుపత్రుల్లో పైలెట్ ప్రాజెక్టు చేపట్టి ఫలితాలను మూల్యాంకనం చేయాలని సమీక్షలో నిర్ణయించారు.

అనంతరం....ఓపీ స్లిప్పులు పొందిన వారు మాత్రమే ఆసుపత్రుల ప్రాంగణంలో సంబంధిత చోట్ల వద్దకు ప్రవేశించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

# డిమాండ్లను అంగీకరించిన కేంద్రం... నిరసన విరమించిన కాక్రోచ్ జనతా పార్టీ

**ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరించడంతో నిరసన విరమించిన సీజేపీ - నీట్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**

**విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని ప్రభుత్వం హామీ - 36 రోజుల పాటు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కొనసాగిన ఆందోళన**

**కేంద్ర మంత్రులు, సీజేపీ నేతల సంయుక్త మీడియా సమావేశంలో ప్రకటన**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తమ నిరసనను విరమించింది. తమ ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో పాటు, ఇతర డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రులు, సీజేపీ ప్రతినిధులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం... కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లతో సీజేపీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా మరో దఫా చర్చలు జరిపారు. చర్చలు ముగిసిన అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లకు అంగీకరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందన్న సద్భావనతో నిరసనను తక్షణమే



విరమిస్తున్నట్లు వారు తెలిపారు. తమ మద్దతుదారులంతా శాంతియుతంగా ఇళ్లకు తిరిగి వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి రాజీనామాతో పాటు, ప్రభుత్వం మరికొన్ని కీలక హామీలు ఇచ్చినట్లు సీజేపీ నేతలు వెల్లడించారు. నీట్ ఆందోళనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన పోలీసు కేసులను ఉపసంహరించుకుంటామని, భవిష్యత్తులో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, నీట్ వ్యవహారంలో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు నిబంధనల ప్రకారం గరిష్ఠ పరిహారం అందజేస్తామని స్పష్టం చేసిందని వివరించారు. ఈ సందర్భంగా సౌరవ్ దాస్ మాట్లాడుతూ, "ప్రభుత్వం మా డిమాండ్లను అంగీకరించింది. కాబట్టి ఆందోళన చేస్తున్న వారందరూ తమ ఇళ్లకు తిరిగి వెళ్లాలని కోరుతున్నాం" అని అన్నారు. అశుతోష్ రంకా మాట్లాడుతూ, "36 రోజుల నిరసన తర్వాత ప్రభుత్వం దిగివచ్చింది. మా డిమాండ్లు తీవ్రమైనవి కావు, చాలా సాధారణమైనవి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని ఆమోదించింది" అని పేర్కొన్నారు.



# చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### పలు రికార్డులను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుజాత

గూడూరు( సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా; చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సుజాత చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఉద్యోగుల హాజరు పట్టిక ఓపి మరియు ఐపి సిబ్బంది పనితీరు సిబ్బంది హాస్పిటల్కు వచ్చు సమయాలు మరియు రికార్డులు పరిశీలించి ప్రశంసించారు. ఇంకా పేదవారికి మంచి ఆరోగ్యాన్ని అందించాలని ఆమె ఉద్యోగ లను ఆదేశించారు. ఫీల్డ్ లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు ఎం ఎల్ హెచ్ పి లు పనితీరు డాక్టర్ లీలా కృష్ణ మరియు సల్మా మేడం అడిగి తెలుసుకున్నారు. వారి టార్గెట్లు సకాలంలో పూర్తిచేయాలని డాక్టర్ ఆదేశించారు. మరియు కచ్చి తంగా పని వేళలు పాటించాలని, డాక్టర్ ద్వారా వారికి తెలపాలని ఆమె కోరారు. హాస్పిటల్ సీనియర్ అసిస్టెంట్ శేఖర్ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ వెంట సిసి రామకృష్ణారెడ్డి, చెన్నూర్ ఎం పి హెచ్ ఎస్ మస్తానయ్య , సిహెచ్ సంపూర్ణమ్మ , పిహెచ్ఎన్ కత్తి అరుణ, సీనియర్ అసిస్టెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



గూడూరు (సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరుజిల్లా; కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గూడూరు పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ హౌసింగ్ ఫర్ అల్ పథకంలో భాగంగా ఏపీ టిడ్కో ద్వారా గూడూరు గాంధీనగర్లో నిర్మితమైన టిడ్కో గృహ సముదా యాలలోని లబ్ధిదారులకు మరియు వారి పిల్లలకు భారత 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని “1. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ హౌసింగ్ --పేదలందరికీ ఇల్లు” అనే అంశం మీద వ్యాచ రచన పోటీలు , 2. “జాతీయ భవనాలు గీయడం” పై చిత్రలేఖనం పోటీలు, 3. “మన ఇల్లు --పరిసరాలు శుభ్రత” మీద స్లోగన్స్ వ్రాయడం మీద పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో లబ్ధిదారులు మరియు వారి పిల్లలు సుమారుగా 70 మంది చురుకుగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఒక్కొక్క పోటీనుండి ప్రథమ,ద్వితీయ ,తృతీయ విజేతలుగా లబ్దిదారుల సహాయ సహకారం తో ఎంపిక చేయడం జరిగింది .పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆగస్టు 15న జరిగే కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో టిడ్కో సి.యల్.సి.టి రమణయ్య, సతీష్ కుమార్ ,మునిసిపల్ సిబ్బంది మరియు టిడ్కో గృహ లబ్దిదారులు పాల్గొన్నారు.

# రైఫిల్ షూటింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన మనస్వి



గూడూరు( సింధూరదర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా; చిల్లకూరు మండలం కృష్ణపట్నం అదాని ఫౌండేషన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కోట మండలం దొరువుకట్ట గ్రామానికి చెందిన దువ్వూరు మనస్వి కేరళ రాష్ట్రంలోని తిరుచ్చిలో జరుగుతున్న అండర్ 14 రైఫిల్ షూటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి పాఠశాలకు ఘర్వకారణంగా నిలిచింది.అలాగే జాతీయస్థాయిలో జరగనున్న రైఫిల్ షూటింగ్ కు ఎంపిక అవడంతో అక్కడి కేరళ ప్రభుత్వం మరియు ఎయిర్ రైఫిల్డఎయిర్ పిస్టోల్ గేమ్స్ అథారిటీ మనస్వికి గోల్డ్ మెడల్ అందజేసి అభినందించారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



గూడూరు( సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు పట్టణంలో తొలి ఏకాదశి సందర్భంగా పలు వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజ లు ఘనంగా నిర్వహించారు. రాజా వీధిలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోస్వామి వారి దర్శనము కొరకు భక్తులు బారులు తీరారు. భక్తులు స్వామి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసింది.



# ముత్తుకూరు గేట్ సుందరీకరణకు మంత్రి నారాయణ ఆదేశం

### ఆరణి కందప్ప మేస్త్రి సత్రంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన మంత్రి

### ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం:మంత్రి

నెల్లూరు (సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా ; నెల్లూరు నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దే దిశగా ముత్తుకూరు గేట్ సెంటర్‌లోని సర్వేపల్లి కాలువ వద్దున ఉన్న స్థలాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం పరిశీలించారు. ఆ ప్రాంతాన్ని బ్యూటిఫికేషన్ ద్వారా సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వీఆర్‌సీ మైదానంలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తర్వాత సంతపేటలోని ఆరణి కందప్ప మేస్త్రి సత్రంలో రూ.3.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్రం ఈఓ ఉషారాణి, పాలకమండలి చైర్మన్ మహేష్, కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులకు ఐడీ కార్డులు అందజేసిన మంత్రి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరణి కందప్ప మేస్త్రీ వంటి మహనీయుడి పేరుతో నడుస్తున్న సత్రంలో ప్రజలకు ఉపయోగపడే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. సంతపేట రద్దీ ప్రాంతం కావడంతో ప్రతిరోజూ వేలాది మంది పాదచారులు, వ్యాపారులు, విద్యార్థులు, సెంట్ జోసెఫ్ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. గంటకు వెయ్యి లీటర్లు, రోజుకు ఐదువేల లీటర్ల వరకు శుద్ధి చేసిన తాగునీటిని అందించే ఈ ప్లాంట్ ప్రజల ఆరోగ్య




పరిరక్షణకు దోహదపడుతుందని చెప్పారు. సమాజ సేవ లక్ష్యంగా ఆరణి కందప్ప మేస్త్రీ సత్రాన్ని ఏర్పాటు చేయడం ఆయన దాతృత్వానికి నిదర్శనమ న్నారు. 1972లో దేవాదాయ శాఖలో విలీనమైన తర్వాత కూడా సత్రం సేవా కార్యక్రమాలను కొనసాగి స్తోందని, ప్రతి ఏడాది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, దుప్పట్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.14 వేల కోట్లతో మంచినీటి ప్రాజెక్టులు, రూ.28 వేల కోట్లతో జలజీవన్ మిషన్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే రెండేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించడమే లక్ష్యమని, 2029 నాటికి జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం, ధార్మిక సంస్థలు, సేవా సంస్థలు కలిసి పనిచేస్తే సమాజంలో మరింత మంచి మార్పు తీసుకురావచ్చని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, బీజేపీ నేత కర్నాటి ఆంజనేయరెడ్డి, జనసేన నేత దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, టీడీపీ నేతలు పుట్టా అజయ్, ధర్మవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో ఘనంగా ఎల్లో డే వేడుకలు

### పసుపు రంగు దుస్తులు, పండ్ల వేషధారణలో అలరించిన కిండర్‌గార్డెన్ చిన్నారులు

### సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలు – కరెస్పాండెంట్ బుస్సారెడ్డి శ్రీకాంత్ రెడ్డి

గూడూరు( సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు పట్టణ సమీపంలోని లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో శనివారం కిండర్‌గార్డెన్ చిన్నారుల కోసం ఎల్లో డే వేడుకలను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా పసుపు రంగు అలంకరణలతో కళకళలాడగా,చిన్నారులు పసుపు రంగు దుస్తులు ధరించి ఆనందోత్సాహాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ బుస్సారెడ్డి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులకు రంగుల ప్రాధాన్యతను తెలియజేయడంతో పాటు వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకత, వేదికపై మాట్లాడే ధైర్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కూడా పాఠశాల ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.చిన్నారులు మామిడి, అరటి, నిమ్మకాయ, అనాస, పొద్దుతిరుగుడు పువ్వు తదితర పసుపు రంగు పండ్లు, పూలు, వస్తువుల



వేషధారణలో ఆకట్టుకున్నారు. ఎల్లో రంగు ప్రత్యేకత, దాని ప్రాముఖ్యత, ప్రకృతిలోని పసుపు రంగు వస్తువుల గురించి చిన్నారులు చక్కగా వివరిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నమశివాయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

చిన్నారుల ప్రతిభకు గుర్తింపుగా అభినందనలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు :భక్తుల సౌకర్యం కోసం ఉచిత బస్సు సౌకర్యం

గూడూరు( సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు మండలం కుందకూరు కనుమరాయ కొండపై వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి సందర్భంగా స్వామి అమ్మవార్లకు విశేష అలంకరణ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా గూడూరు మండలం కుందకూరు కనుమ రాయ కొండపై వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు విశేషాలను వైభవంగా నిర్వహించారు భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనం కొరకు బారులు తీరారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు భక్తుల కొరకు ఆలయ కమిటీ వారు ఉచిత నూతన బస్సును ప్రారంభించారు ప్రతి శనివారం భక్తుల కొరకు ఉచిత బస్సు అందుబాటులో ఉంటుందని తెలిపారు.



# ఆలయ అభివృద్ధికి కృషి చేయండి



నెల్లూరు (సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా ; నెల్లూరు నగరంలోని 125 సంవత్సరాల చరిత్ర కలిగిన సంతపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సతీమణి రమాదేవితో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నూతన పాలకమండలి చైర్మన్ ముప్పాళ్ల విజేతా రెడ్డి, సభ్యులు శివ ప్రదీప్, జీత్ సింగ్, చైతన్య, విజయ్‌కుమార్, లతేష్, శిల్పా, శిరీషాతో పాటు ఎక్స్‌అఫీషియో సభ్యులను మంత్రి దంపతులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 125 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పవిత్ర క్షేత్రం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ ముప్పాళ్ల విజేతా రెడ్డి, సభ్యులు స్వామివారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. 1891లో ఆలయ నిత్య నైవేద్యాల కోసం భూదానం చేసిన రంగారావు, జింక వాహనోత్సవం కోసం తన ఇంటిని దానం చేసిన ములుమూడి సుబ్బమ్మ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. వారి త్యాగస్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. రహదారి కంటే మూడు అడుగుల లోతులో ఉన్న

## పాలక మండలికి పురపాలక శాఖ మంత్రి సూచన

ఆలయాన్ని 2017లో భక్తుల సహకారంతో తొమ్మిది అడుగుల ఎత్తుకు పెంచి పునర్నిర్మించడం చారిత్రక ఘట్టమని మంత్రి అన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే పల్లకీ సేవ, శ్రీరామనవమి సందర్భంగా జరిగే తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాలు, హనుమజ్జయంతి, చైత్ర శుద్ధ పౌర్ణమి రథోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలకమండలి సేవాభావంతో పనిచేయాలని సూచించారు.ప్రతి ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆలయంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆంజనేయస్వామి భక్తికి ప్రతిరూపం, ధైర్యానికి ప్రతీక, సేవకు నిదర్శనమని పేర్కొంటూ, ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో ఐక్యత, క్రమశిక్షణ, సేవాభావం మరింత పెరుగుతాయని అన్నారు. నూతన పాలకమండలి ఆలయ అభివృద్ధితో పాటు ధార్మిక కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించి ఈ క్షేత్రానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, రాష్ట్ర వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, టీడీపీ మహిళా నేత కపిర రేవతి, బీజేపీ నేతలు సురేంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, జనసేన నేత దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, టీడీపీ నేతలు కిన్నెర ప్రసాద్, డీవీఎస్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.5కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఇద్దరు అంతర్రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లుతో పాటు ముగ్గురు అరెస్టు

ఎర్ర చందనం అక్రమ రవాణా అరికట్టడం కోసం టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్

శేషాచలం అడవుల్లోని విలువైన ఎర్రచందనం దొంగలను కర్ణాటక, హర్యానా, వెస్ట్ బెంగాల్ తదితర రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్ ను ఛేదించిన టాస్క్ ఫోర్స్ - అరెస్టు అయిన వారిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు

గృహోపకరణాల రవాణా ముసుగులో ఎర్రచందనం స్మగ్లింగ్ - బొలెరో వాహనం స్వాధీనం

ఎర్రచందనం అక్రమ రవాణా ని అరికట్టడం కోసం మున్ముందు మరింత కఠిన చర్యలు, తప్పు చేసిన వారిని ఎవరిని ఉపేక్షించేది లేదు

ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించిన టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్ . సుబ్బరాయుడు




తిరుపతి (సింధూర దర్శిని) 25 జూలై తిరుపతి జిల్లా ; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎస్పీ ఎల్ .సుబ్బారాయుడు, మార్గదర్శకత్వంలో, ఆర్ ఎస్ ఏ స్టాఫ్ హెడ్ ఎస్పీ . పి. శ్రీనివాస్. కులశేఖర్ ఆధ్వర్యం లో శేషాచల అడవులలో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడం తో పాటు, ఎర్ర చందనం కేసు లలో ముద్దాయిలు గా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్ మరియు స్టేట్ ఇంటలిజెన్స్ బృందం అటవీ సిబ్బంది కి రాబడిన ఖచ్చితమైన సమాచారంతో కడప జిల్లా, అవదూత కాశినాయన మండలం లోని జ్యోతి గుడి -- వరికుంట వరికుంట్ల గ్రామము సమీపమున వాహనములు తనిఖీ చేస్తూ ఉండగా బొలెరో మ్యాక్సీ ట్రక్ కంటైనర్ వాహనము లో ఇంటి సామాన్లు తరలించే ముసుగులో ఎర్ర చందనం అక్రమ రవాణా చేస్తూ ఉండిన హర్యానా రాష్ట్రానికి చెందిన సన్నీ మరియు రమేశ్ అను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి నుండి సుమారు 1.5 కోట్ల రూపాయల విలువ గల ఒక బోలోరో మ్యాక్సీ వాహనంతో సహా 78 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. విచారణలో భాగంగా జ్యోతి ఫారెస్ట్ బీట్ లో పని చేస్తున్న ఎఫ్ బి ఓ మల్లికార్జునుడు ఈ ఎర్ర చందనం అక్రమ రవాణా లో ప్రధాన ఎర్ర చందనం స్మగ్లర్లకు సహకరిస్తునట్లు గుర్తించి సదరు ఎఫ్ బి ఓ మల్లికార్జునుడు ను అదుపులోకి తీసుకోవడం జరిగినది. ఈ స్మగ్లింగ్ కార్యకలాపాల ద్వారా లో బెంగళూరు, హర్యానా, కలకత్తా లోని కొంత మంది ప్రధాన సూత్రధారుల పాత్ర ని గుర్తించడం జరిగింది, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి త్వరలో వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది.ఎర్ర చందనం దుంగలు మరియు వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అంతర రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేసి, తద్వారా వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు ని అరెస్ట్ చేయడం లో కీలక పాత్ర పోషించిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడమైనది.

అరెస్ట్ కాబడిన ముద్దాయిలు

1.సన్నీ,వయస్సు: 28 సం., తండ్రి: నరేష్ కుమార్, మట దర్వాజా స్ట్రీట్, రోహతక్ టౌన్ మరియు జిల్లా హర్యానా రాష్ట్రం.

2.రమేష్, వయస్సు : 33 సం., తండ్రి మంగల్, బలాబ్ 112, గడ్డి పోస్ట్, రోహతక్ టౌన్ మరియు జిల్లా హర్యానా రాష్ట్రం

3.మల్లికార్జునుడు, వయసు 54 సం,, తండ్రి రాముడు, వృత్తి: ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, జ్యోతి ఫారెస్ట్ బీట్ ఏరియా.

# ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం పేదలకు సేవా కార్యక్రమాలు

15 నిరుపేద కుటుంబాలకు 18 రకాల పలసరుకులు పంపిణీ



గూడూరు (సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరులోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిరుపేదలకు ఉచితంగా నిత్యా వసర వస్తువులను పంపిణీ చేశారు. కీర్తిశేషులు పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం, వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి పూర్తి సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉదయం 10 గంటలకు బాలాజీ నగర్‌లోని ప్రగతి ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 15 నిరుపేద కుటుంబాలకు 18 రకాల పలసరుకులను (నిత్యావసరాలను) అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రగతి సేవా సంస్థ ధ్యేయమని అన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా చేపడుతున్న ఈ సేవా యజ్ఞంలో భాగంగా 15 కుటుంబాలకు 18 రకాల నిత్యావసరాలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు కాటూరు శ్రీనివాసులు , చైతన్య ప్రిన్సిపాల్ శ్రీనివాసులు వాచి షాప్ రాము పిల్లల శ్రీనివాసులు వివిఎంసి మెంబర్ వెంకటేశ్వరరావు క్యాటరింగ్ బాబురావు రాజశేఖర్ రెడ్డి అడపాల రవి కొండూరు సురేష్ రాజు కోట వెంకటేశ్వర్లు సోనాలి సిల్వర్ ప్యాలెస్ మళ్లీ డీన్ శ్రీహరి పోతిరెడ్డి పెంచలయ్య సంచి ముని ప్రసాద్ యశ్వంత్ మాములూరు వెంకట్రావు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్ట్ దిగ్గజం పిడిఆర్ మృతి పట్ల ఎంపీ వేమిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

నెల్లూరు( సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా ; ఎన్నో ఏళ్లుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన కమ్యూనిస్ట్ సీనియర్ నాయకులు, సీపీఐ రాష్ట్ర నేత పముజుల దశరథ రామయ్య శుక్రవారం హఠాన్మరణం చెందడం నన్ను తీవ్రంగా కలచివేసిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూయడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజా నాయకులుగా గుర్తింపు తెచ్చుకుని వివిధ పదవుల్లో పముజుల దశరథ రామయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఎంపీ కొనియాడారు. రైతులు, కార్మికులు, నిరుపేదల సంక్షేమాన్ని శ్వాసిస్తూ, దశాబ్దాల పాటు ప్రజా పోరాటాలలో ఆయన ముందంజలో నిలిచారని తెలిపారు. జీవితాంతం నిరాడంబరత, నిబద్ధత, ప్రజాసేవనే ఊపిరిగా జీవించిన పి.డి.ఆర్ నేటి రాజకీయ నాయకులకు, ప్రజాబంధువులకు ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. దశరథ రామయ్య మరణం నెల్లూరు జిల్లాకే కాకుండా, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని వేమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, శోకసంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు, పార్టీ సహచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# చేవూరుని కలిసిన నూతన సమన్వయకర్త



గూడూరు( సింధూరదర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా: గూడూరు నియోజకవర్గ వైసిపి నూతన సమన్వయకర్త బూదూర గురవయ్య శనివారం వైయస్సార్సీపి పార్టీ సీనియర్ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డిని చెన్నూరు లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువా కప్పి సత్కరించి, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి ఆశీస్సులు తీసుకొని అండగా ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ చంద్రమోహన్ రెడ్డి , మనుబోలు కృష్ణయ్య , బల్లి వెంకటేశ్వర్లు, మహేంద్ర యాదవ్ , ప్రభాకర్ రాజు, పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి ఏ గ్రేడ్ గుర్తింపు తీసుకురావాలి: ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్






గూడూరు( సింధూర దర్శిని) 25 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు నియోజకవర్గంలో రెవెన్యూ, పోలీసు శాఖ పనితీరు కొంత ఇబ్బందికరంగా ఉందని దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా గూడూరు నియోజకవర్గానికి బి గ్రేడ్ వచ్చిందని అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి నియోజకవర్గానికి ఏ గ్రేడ్ గుర్తింపు తీసుకురావాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోనే నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లానింగ్ యూనిట్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ఆర్టీవో అరుణ కుమారి నియోజకవర్గంలోని అన్ని మండలాల పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా పెండింగులో ఉన్న సమస్యలు పూర్తయిన పనులు వాటిపై చర్చించారు. ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కొన్ని శాఖల అధికారుల పనితీరు బాగాలేదని దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా నియోజక వర్గానికి ర్యాంకు తగ్గుతూ వస్తుందని అన్నారు. అధికారులు సక్రమంగా పనిచేసే ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి అప్పుడే మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రధానంగా రెవిన్యూ పోలీసు శాఖలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు తమ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలను పలుమార్లు తిప్పుకోకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు . ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి బాగా పనిచేసి నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సేవకు సరికొత్త చిరునామా.. తెనాలిలో రెడ్‌క్రాస్-రోటరీ రక్తనిధి కేంద్రం

**మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ప్రారంభం**

**రూ.30 కోట్లతో ఆయుష్ ఆసుపత్రి.. 300 పడకల జిల్లా ఆసుపత్రే లక్ష్యం**

**రక్తదానం మహాదానం.. సేవాసంస్థల భాగస్వామ్యంతో వైద్య సేవలకు మరింత బలం**



తెనాలి సింధూరదర్శిని: అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం ఎవరూ ఇబ్బందులు పడకుండా ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్--రోటరీ రక్తనిధి కేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ--రోటరీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తనిధి కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం కేంద్రంలోని ఆధునిక సదుపాయాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెనాలి వైద్య సేవల పరంగా ప్రత్యేక గుర్తింపు పొందిన పట్టణమని, ఆ స్థాయిని మరింత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ ఏడాదిలోనే జిల్లా ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు, అదే ప్రాంగణంలో రూ.30 కోట్ల వ్యయంతో ఆధునిక ఆయుష్ ఆసుపత్రి నిర్మాణాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే తెనాలి, పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్న మంత్రి, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిరంతరం స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్త నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అవసరమైన ప్రతి సందర్భంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పూర్తి సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న రామచంద్రరాజు, భానుమతి దంపతులు, వారి బృందాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. దాతల విరాళాలు సరిపోని పరిస్థితిలో భానుమతి స్వయంగా సుమారు రూ.8 లక్షలు వెచ్చించి రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు సహకరించడం సేవాభావానికి నిదర్శనమని కొనియాడారు. తెలంగాణలోని మోయినాబాద్ రోటరీ క్లబ్ తెనాలి ప్రజల కోసం రూ.15 లక్షల ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. 2009 వరదల సమయంలో రెడ్‌క్రాస్, భానుమతి బృందం అందించిన సేవలను గుర్తు చేసిన మంత్రి, విపత్తుల సమయంలో వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. రెడ్‌క్రాస్ కార్యకలాపాల విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. తెనాలి మున్సిపాలిటీని దేశంలోనే ఆదర్శవంతమైన పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, ప్రజలు సమష్టిగా కృషి చేసినప్పుడే సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమవుతుందని, భావితరాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, రోటరీ క్లబ్ సభ్యులు, వైద్యశాఖ అధికారులు, వైద్యులు, స్వచ్ఛంద రక్తదాతలు, జనసేన నాయకులు, సామాజిక సేవకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకుకు సరికొత్త హంగులు

**తెనాలిలో నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల, ఎమ్మెల్సీ ఆలపాటి**



తెనాలి సింధూరదర్శిని: సహకార బ్యాంకులు ప్రజలకు నమ్మకమైన ఆర్థిక సేవలు అందిస్తూ స్థానిక ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు & వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి పట్టణంలోని టీబీ రోడ్, కొత్తపేటలో గల నెం.22 ది తెనాలి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతనంగా పునరుద్ధరించిన గ్రౌండ్ ఫ్లోర్ భవనాన్ని శనివారం మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతులు, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి వర్గాలు, మహిళా సంఘాలకు సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సహకార బ్యాంకులు స్థానిక ప్రజల అభివృద్ధికి కీలక భూమిక పోషిస్తున్నాయని చెప్పారు. వినియోగదారులకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడంతో పాటు ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ బ్యాంకు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతనంగా పునరుద్ధరించిన భవనంలోని వివిధ విభాగాలను మంత్రి, ఎమ్మెల్సీ పరిశీలించి బ్యాంకు అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఖాతాదారులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు అందించేలా చేపట్టిన అభివృద్ధి పనులను అభినందించారు. బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తున్న పాలకవర్గాన్ని ప్రశంసిస్తూ, సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఖాతాదారులు, ప్రముఖులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అఖండ జ్యోతిని ప్రజ్వలింపజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ, మక్కెన

వినుకొండ-సింధూరదర్శిని: తొలి ఏకాదశి మహోత్సవాల సందర్భంగా వినుకొండ కొండపై ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొని అఖండ జ్యోతిని ప్రజ్వలించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేద మంత్రోచ్చారణలు, శివనామస్మరణ మధ్య అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



## ఎరువులను ఎంఆర్‌పికి మించి అమ్మితే లైసెన్స్‌లు రద్దు చేస్తాం: డిఏఓ




గుంటూరు సింధూరదర్శిని: యూరియా డిఏపి ఎరువులను రైతులకు ఏ.పీ.ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ ద్వారా మాత్రమే విక్రయాలు జరపాలని గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని పద్మావతి అన్నారు. శనివారం గుంటూరు కృషి భవన్ లో సబ్ డివిజన్లోని ఏడు మండలాల ఎరువుల డీలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలర్ కూడా రైతులు వేయిపోయే పంట తెలుసుకొని పంట వారీగా విస్తీర్ణం వారీగా ఎరువులు ఇవ్వాలని తెలిపారు, మిగతా ఎరువులు అయినటువంటి కాంప్లెక్స్ ఎరువుల్ని ఎప్పటిలాగే ఇవ్వొచ్చన్న ఆమె, ఎరువుల డీలర్లు ఎవరూ కూడా యూరియా, డి ఏ పి ఎరువులను యమ్ ఆర్ పి రేటు కంటే ఎక్కువకు అమ్మరాదని, ఎవరైనా అమ్మితే, వారి యొక్క లైసెన్సుల్ని సస్పెండ్ చేసి శాశ్వతంగా లైసెన్స్ లని రద్దు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు,ఈ ఖరీఫ్ లో రైతులకి యూరియా డిఏపి ఎరువులకు ఎటువంటి కొడతలేదని, ఎరువుల డీలర్లు అందరూ కూడా రైతులు ఓటీపీలు చెప్పటం ఆలస్యం అయినప్పుడు, విధిగా ఎల్ 1 డివైసులు, బయోమెట్రిక్ ద్వారా ద్వారా రైతులకు ఎరువులు ఇవ్వాలన్నారు. సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన గుంటూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు యన్.మోహనరావు మాట్లాడుతూ ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం ప్రతి ఒక్క ఎరువుల డీలర్ కూడా వారి యొక్క షాపుల్లో స్టాక్ బోర్డు కనపడేటట్టు పెట్టాలని, లైసెన్స్ ని అందరికీ తెలిసేటట్టు ప్రదర్శించాలని, స్టాక్ రిజిస్టర్ లు మెయింటైన్ చేయాలని, ప్రతి ఎరువులను కూడా ఫారం '0'లో ఇంక్లూజన్ చేసుకొని ఎరువుల అమ్మాలని పేర్కొన్నారు, ప్రతినెల 5వ తారీఖు లోపు స్టాక్ రిపోర్టులను స్థానిక వ్యవసాయ అధికారికి అందజేయాలన్నారు. డిఏఓ ఆఫీస్ ఏ.ఓ. గౌతమ్ ప్రసన్న మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి బయో స్టిములంట్స్ ను తమ యొక్క లైసెన్స్ ల లో ఫార్మ్ '0' లను ఇంక్లూజ్ చేసుకుని అమ్మాలని, ప్రతియొక్క ఎరువుల డీలర్ కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించి వ్యాపారం చేయడం అవసరమని, ఎవరూ కూడా నిభంధనలు ఉల్లంఘనకు పాల్పడవద్దని సూచించారు, సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు రమణ, కిషోర్, సుబ్రహ్మణ్యం, వాసంతి, సుగుణ బేగం, సునీత, లక్ష్మిలు, గుంటూరు సబ్ డివిజన్ లోని ఏడు మండలాల పి ఏ సి ఎస్ తదితరులు పాల్గొన్నారు.



## సౌజన్యకు ఉత్తమ సేవ పురస్కారం రావడం అభినందనీయం

**పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు జివిఎస్ రామకృష్ణ**

తెనాలి సింధూరదర్శిని:ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించు కుని కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఈ విశేష కృషిచేసిన సచివాల సచివాలయ ఆరోగ్య కార్యదర్శి ఆరే సౌజన్యకు ఉత్తమ సేవ పురస్కారం రావడం అభినందనీయమని పద్మశాలీయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జేవీఎస్ రామకృష్ణ అన్నారు.గర్భిణీ స్త్రీలను నూరు శాతం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్లో అనుసంధానం చేసిన ఆరోగ్య కార్యకర్తలను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి లు ప్రశంసించారు. ఈ సందర్భంగా గుంటూరు కలెక్టరేట్ లోని డిఆర్సి సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో తెనాలి గంగానమ్మపేట సచివాలయంలో ఆరోగ్య కార్యదర్శిగా పనిచేయుచున్న ఆరే సౌజన్యకు ఉత్తమ సేవలను అందించినందుకు జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రజారోగ్య పరిరక్షణ, కుటుంబ సంక్షేమ కార్యక్రమములు సమర్థవంత మైన అమల్లో సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమంలోను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేసేందుకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. పద్మశాలీయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గర్భిణీలను నాణ్యమైన వైద్య సేవలు అందించుటలో ప్రతి అర్హురాలిని అనుసంధానం చేయడంలో సిబ్బంది చూపిన అంకితభావం అభినందనీయమని పద్మశాలీయ ఉద్యోగుల రాష్ట్రఅధ్యక్షులు గుద్దంటి వెంకటశివరామకృష్ణ, తెనాలి యూనిట్ అధ్యక్షులు తిరువీధుల నాగేశ్వర రావు ఉపాధ్యక్షులు అందెబాలచంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి బిట్రా సుబ్బారావు ఆర్థిక కార్యదర్శి పడవల శివయ్య మాచర్ల లీలా శ్రీనివాసమూర్తి, కందుల శ్రీనివాసరావు,జి. సుబ్బారావు ,ఎం.వి.ప్రసాద్, విశ్రాంత డిప్యూటీ డెమో వంకదారసుబ్బారావు,మైలా అప్పారావు అభినందనలు తెలిపారు.

## వినుకొండ గాండ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ గుంటకల ప్రసాదు, విశ్రాంత సిఐ శివంజనేయులు**



వినుకొండ, సింధూరదర్శిని: తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని కొండపై వేంచేసి వున్న శ్రీ రామలింగేశ్వర స్వామి ని దర్శించుకోవడానికి విచ్చేసే భక్తులకు మెయిన్ బజార్ లోని శ్రీ రామ మందిరం వద్ద వినుకొండ గాండ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ గుంటకల ప్రసాదరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వినుకొండ గాండ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారి దర్శనానికి వచ్చేటటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమని అన్నారు,విశ్రాంత సర్కిల్ ఇన్స్పెక్టర్ చిట్టింశెట్టి శివాంజనేయులు మాట్లాడుతూ గాండ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందన్నారు. కొండపై వేంచేసి వున్న శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు,వ్యాపార వర్గాలు,అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో చిట్టింశెట్టి శ్రీనివాసరావు (రెడీమేడ్) వేములపాటి శ్రీనివాసరావు(ఆడితి)నల్లం శ్రీనివాసరావు,మిలటరీ కోటేశ్వర రావు, బుదాటి రమేష్,నాగరపు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

వినుకొండ సింధూరదర్శిని:తొలి ఏకాదశిని పురస్కరించుకుని వినుకొండ కొండపై వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామివారిని ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.అనంతరం కొండపైకి వచ్చిన భక్తులను పలకరిస్తూ ఫలహారాలు పంపిణీ చేశారు. కొండపైన ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమాన్ని, అలాగే కొండ కింద 'శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొండ కింద నుంచి స్వయంగా బస్ టికెట్ తీసుకొని బస్సులో కొండపైకి వెళ్లిన జీవీ తిరుగు ప్రయాణం కూడా బస్సులోనే చేయడం విశేషం.చీఫ్ విప్ గా ఉంటూ సామాన్య భక్తుడిలా బస్సులో ప్రయాణించడం పట్ల స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్పిన్నింగ్‌తో మాయం.. ఇక డ్రోన్లను పట్టుకోవడం కష్టమే!

**వేగంగా తిరుగుతూ కంటికి కనిపించకుండా పోయే డ్రోన్ ఆవిష్కరణ**
**'ఫాంటమ్ ట్విస్ట్' పేరుతో ప్రయోగాత్మక యూఏవీని రూపొందించిన ఇంజనీర్లు**
**మనుషుల దృష్టి పరిమితులను ఆధారంగా చేసుకుని దీని రూపకల్పన**
**సాధారణ డ్రోన్ల కంటే 10 రెట్లు తక్కువగా కనిపించే సామర్థ్యం**
**వన్యప్రాణుల పరిశీలన, పర్యవేక్షణకు ఎంతగానో ఉపయోగకరమని అంచనా**



సాధారణంగా డ్రోన్లు కంటికి కనిపించకుండా ఉండేందుకు పరిసరాల్లో కలిసిపోయే రంగులు లేదా ప్రత్యేక మెటీరియల్స్ వాడుతుంటారు. కానీ, అమెరికాలోని నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీ ఇంజనీర్లు దీనికి భిన్నంగా ఆలోచించి ఒక కొత్తరకం డ్రోన్‌ను ఆవిష్కరించారు. దీని పేరు 'ఫాంటమ్ ట్విస్ట్'. ఇది గాల్లో అత్యంత వేగంగా తన చుట్టూ తాను తిరుగుతూ కంటికి కనిపించకుండా మాయమవుతుంది. సెకనుకు 25 సార్లు తిరగడం వల్ల, మన కళ్ళు దాని కదలికలను గుర్తించలేవు. దీంతో ఆ డ్రోన్ స్పష్టంగా కనిపించకుండా కేవలం ఒక మసక నీడలా మాత్రమే కనిపిస్తుంది. ఈ వినూత్న ఆవిష్కరణ వెనుక ఉన్న సాంకేతికతను నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎమ్మా అలెగ్జాండర్ వివరించారు. "ఒక కెమెరాకు ఎక్స్‌పోజర్ టైమ్ ఉన్నట్టే, మన కన్ను కూడా ఒక దృశ్యాన్ని పూర్తిగా గ్రహించడానికి కొంత సమయం తీసుకుంటుంది. ఫాంటమ్ ట్విస్ట్ డ్రోన్ అత్యంత వేగంగా తిరగడం వల్ల దానిలోని భాగాలన్నీ కలిసిపోయి ఒకటే మసకగా కనిపిస్తాయి. దీంతో పరిసరాల్లో వచ్చిన చిన్న మార్పును ఎవరూ అంత సులభంగా గమనించలేరు" అని ఆమె తెలిపారు. సాధారణంగా నాలుగు రెక్కలుండే క్వాడ్‌కాప్టర్ డ్రోన్లలో బాడీ స్థిరంగా ఉండి, కేవలం ప్రొపెల్లర్లు మాత్రమే తిరుగుతాయి. కానీ, ఫాంటమ్ ట్విస్ట్‌కు ఒకే మోటార్, ఒకే ప్రొపెల్లర్ ఉంటాయి. ప్రొపెల్లర్ తిరిగే దిశకు వ్యతిరేక దిశలో డ్రోన్ బాడీ మొత్తం వేగంగా తిరుగుతుంది. ఈ మోషన్ బ్లర్ కారణంగా అది దాదాపుగా అదృశ్యమైనట్టు అనిపిస్తుంది. ఈ డ్రోన్ ఆకారాన్ని చేతితో డిజైన్ చేయలేదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో పూర్తిగా ఆటోమేటెడ్ పద్ధతిలో దీన్ని రూపొందించారు. ముందుగా లక్షలాది డిజైన్లను ఏఐ ద్వారా జనరేట్ చేసి, వాటిలో గాల్లో ఎగరగల సామర్థ్యమున్న 20,000 డిజైన్లను ఫిల్టర్ చేశారు. చివరకు అత్యంత సమర్థవంతమైన డిజైన్‌ను ఎంపిక చేసి, దాన్ని నిర్మించారు. అరచేతిలో ఇమిడిపోయే ఈ డ్రోన్ బరువు కేవలం 30 గ్రాములు మాత్రమే. సాధారణ క్వాడ్‌కాప్టర్‌తో పోలిస్తే, ఇది కంటికి కనిపించే అవకాశం 10 రెట్లు తక్కువని పరిశోధకులు చెబుతున్నారు. "ఈ రూపకల్పన ప్రక్రియ మొత్తం ఆటోమేటెడ్. అన్ని ప్రమాణాలకు సరిపోయే డ్రోన్‌ను గుర్తించాక, దాన్ని నిర్మించాం. డ్రోన్లను దాచేందుకు చాలామంది వాటిని పరిసరాల్లో కలిపే ప్రయత్నం చేస్తారు. కానీ మేము మనుషుల దృష్టి పరిమితులను ఆధారంగా చేసుకుని ఈ డ్రోన్‌ను డిజైన్ చేశాం" అని ఈ ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన ప్రొఫెసర్ మైఖేల్ రూబెన్‌స్టెయిన్ వివరించారు. ఫాంటమ్ ట్విస్ట్ పూర్తిగా అదృశ్యం కానప్పటికీ, వీడియోలో ఒక దెయ్యం నీడలా (స్రష్టశీర్శ్రీఎ ంఎబస్త్రవ) కనిపిస్తుంది. అయితే, స్థిరంగా ఉంటూ వెంటనే దృష్టిని ఆకర్షించే సాధారణ డ్రోన్లతో పోలిస్తే, దీని కదలికలను గుర్తించడం చాలా కష్టం. ముఖ్యంగా, ఒక్క క్షణం పక్కకు చూసి మళ్ళీ చూస్తే దాన్ని కనిపెట్టడం అసాధ్యం. ఈ పరిశోధన వివరాలను సిడ్నీలో జరిగిన 'రోబోటిక్స్: సైన్స్ అండ్ సిస్టమ్స్ 2026' సదస్సులో ప్రజెంట్ చేశారు. మనుషులకు, జంతువులకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా వన్యప్రాణులను సర్వే చేయడానికి, నిర్మాణాలను పర్యవేక్షించడానికి ఈ డ్రోన్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

## కేంద్రం నుంచి మూడు హామీలు లభించాకే దీక్ష విరమించా: వాంగ్‌చుక్

**పేపర్ లీక్‌పై పార్లమెంట్‌లో చర్చకు హామీ ఇచ్చారన్న వాంగ్‌చుక్**
**పరీక్షల వ్యవస్థలో జవాబుదారీతనంపై చర్చిస్తామని హామీ లభించిందని వెల్లడి**
**ఆందోళన చేసిన విద్యార్థులపై కేసులు ఉండవని భరోసా**
**లిఖితపూర్వక హామీల తర్వాతే దీక్ష విరమించానన్న వాంగ్‌చుక్**



నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రభుత్వం మూడు కీలక హామీలు ఇచ్చిందని సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడించారు. పరీక్షల వ్యవస్థలో జవాబుదారీతనం, విద్యార్థులపై పోలీసు చర్యలు, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు సాయం వంటి అంశాలపై కేంద్రం లిఖితపూర్వక హామీ ఇచ్చిన తర్వాతే తన నిరాహార దీక్షను విరమించినట్లు తెలిపారు. 26 రోజుల పాటు కొనసాగిన నిరాహార దీక్ష అనంతరం గురుగ్రామ్‌లోని మేదాంతా ఆసుపత్రిలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఆయన్ను కలిసి హామీల పత్రాన్ని అందజేశారు. గత రెండు రోజులుగా కేంద్రంతో చర్చలు జరిగాయని, మాటలకే పరిమితం కాకుండా లిఖితపూర్వక హామీ ఇవ్వాలని పట్టుబట్టడంతో దీక్షను రెండు రోజులు పొడిగించాల్సి వచ్చిందని వాంగ్‌చుక్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం.. నీట్ పేపర్ లీక్‌తో పాటు పరీక్షల వ్యవస్థలో ఉన్న లోపాలు, బాధ్యులపై చర్యల అంశాన్ని పార్లమెంట్‌లో చర్చిస్తామని తెలిపింది. పేపర్ లీక్ ఘటనల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందిస్తామని కూడా హామీ ఇచ్చింది.
అలాగే ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ఆందోళన చేసిన విద్యార్థులపై ఎలాంటి కేసులు నమోదు చేయబోమని కేంద్రం స్పష్టం చేసింది. ఈ హామీల తర్వాతే తాను నిరాహార దీక్షను విరమించానని వాంగ్‌చుక్ చెప్పారు. దేశవ్యాప్తంగా అనేక మంది దీక్ష విరమించాలని కోరిన విషయాన్నీ ఆయన గుర్తు చేశారు. దీక్ష ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ కూడా స్పందించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకునే దిశగా సాగాలని వాంగ్‌చుక్‌కు సూచించారు. మరోవైపు పేపర్ లీక్ ఘటనలపై ఇప్పటికే నిందితులను అరెస్టు చేశామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నిరంకుశ పాలనను బొద్దింకలు మోకాళ్లపైకి వంచారు: ప్రకాశ్ రాజ్

**కాక్రోచెస్ కి నా అభినందనలు అంటూ ట్వీట్**
**యువత పక్షాన నిలబడిని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అన్న ప్రకాశ్ రాజ్**



ఒక నిరంకుశ పాలనను సైతం సామాన్యులు మోకాళ్లపై కూర్చోబెట్టగలరని నిరూపించారని నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించారు. దేశంలో జరుగుతున్న సామాజిక, రాజకీయ పరిణామాలపై నిత్యం తనదైన శైలిలో నిలదీసే ప్రకాశ్ రాజ్... తాజాగా నీట్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై స్పందించారు. సీజేపీ ఆధ్వర్యంలో సాగిన పోరాటాన్ని, దానికి మద్దతుగా నిలిచిన సోనమ్ వాంగ్‌చుక్, యువతను ఉద్దేశించి ఎక్స్ వేదికగా పదునైన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాన్ని, అధికారాన్ని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందనే విషయాన్ని ఈ ఉదంతం నిరూపించిందని పేర్కొంటూ ప్రకాశ్ రాజ్ ఆసక్తికర పోస్ట్ చేశారు. "నా ప్రియమైన 'కాక్రోచెస్' (బొద్దింకలు)కి నా అభినందనలు. ప్రియమైన సోనమ్ వాంగ్‌చుక్ సర్ మరియు యువత పక్షాన నిలబడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఒక నిరంకుశ పాలనను సైతం మీరు మోకాళ్లపైకి తెప్పించగలరని నిరూపించారు" అని పేర్కొంటూ చయబం-ఖంఎఅఅస్త్ర అనే హాష్‌ట్యాగ్‌ను జోడించారు.

# ఉద్యోగం రాకపోవడానికి కారణం నైపుణ్యం కాదా?.. నిపుణుడు చెప్పిన నిజాలివే!

-100కు పైగా ఇంటర్వ్యూలు చేసిన టెక్ నిపుణుడు పంచుకున్న అనుభవాలు
-ఉద్యోగ తిరస్కరణలకు టెక్నికల్ నైపుణ్యం కంటే కమ్యూనికేషన్ లోపాలే కారణం
-ఆలోచనలను క్రమపద్ధతిలో చెప్పడం, స్మాల్ టాక్‌లో పాల్గొనడం చాలా ముఖ్యం
-సమాధానాలు సంక్షిప్తంగా ఉండాలి, అనవసరంగా పొడిగించడం ప్రమాదకరం



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం సంపాదించడం ఒక సవాలుగా మారింది. ఎన్నో రౌండ్ల ఇంటర్వ్యూలు దాటితే కానీ కొలువు దక్కని పరిస్థితి. అయితే, చాలామంది అభ్యర్థులు కేవలం సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి పెట్టి, కమ్యూనికేషన్ వంటి కీలక అంశాలను విస్మరిస్తుంటారు. ఇదే వారి వైఫల్యానికి ప్రధాన కారణమని ఓ నిపుణుడు స్పష్టం చేస్తున్నారు. ఇటీవల వందలాది మందిని ఇంటర్వ్యూ చేసిన ఒక ప్రముఖ టెక్నాలజీ కంపెనీ ఉద్యోగి, అభ్యర్థులు పదే పదే చేస్తున్న తప్పులను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ సలహాలు ఇప్పుడు ఉద్యోగార్థుల్లో హాట్ టాపిక్‌గా మారాయి.
గత కొన్ని నెలల్లో సుమారు 100కు పైగా ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చెప్పిన ఆ ఉద్యోగి, 'రెడ్డిట్' అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో తన అనుభవాలను పంచుకున్నారు. ఆయన ప్రకారం చాలామంది అభ్యర్థులు తిరస్కరణకు గురవడానికి వారి సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉండటం కారణం కాదు, వారి కమ్యూనికేషన్ విధానం, ఆలోచనలను వ్యక్తపరిచే తీరే ప్రధాన సమస్య.

### ఆలోచనలను క్రమపద్ధతిలో చెప్పడం ముఖ్యం

ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఎంత గొప్ప సమాధానం ఆలోచించినా, దాన్ని ఒక పద్ధతి ప్రకారం, స్పష్టంగా చెప్పలేకపోతే ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు. అస్తవ్యస్తంగా, అయోమయంగా సమాధానాలు చెప్పడం వల్ల ఇంటర్వ్యూ చేసేవారిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అందుకే తమ ఆలోచనలను ఒక నిర్మాణాత్మక పద్ధతిలో చెప్పడం ముందుగా ప్రాక్టీస్ చేయాలని ఆయన సూచించారు.

### స్మాల్ టాక్ తక్కువ అంచనా వేయొద్దు

ఇంటర్వ్యూ అంటే కేవలం ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమే కాదని, అదొక సంభాషణ అని గుర్తుంచుకోవాలి. ఇంటర్వ్యూ చేసేవారు 'మీది ఏ ఊరు?' వంటి సాధారణ ప్రశ్నలు అడిగినప్పుడు, చాలామంది సమాధానం చెప్పి ఊరుకుంటారు. కానీ, అలా కాకుండా తిరిగి అదే ప్రశ్న వారిని అడగడం ద్వారా సంభాషణను కొనసాగించాలని నిపుణుడు సలహా ఇచ్చారు. దీనివల్ల అభ్యర్థి కేవలం సాంకేతికంగానే కాదు, కలిసి పనిచేయడానికి కూడా సరైన వాతావరణం కల్పిస్తారనే నమ్మకం కలుగుతుంది.

### సంక్షిప్తతే విజయ రహస్యం

కొంతమంది అభ్యర్థులు తమకు తెలిసిన విషయాన్ని చెప్పడానికి చాలా ఎక్కువ సమయం తీసుకుంటారు. సమాధానాలను అనవసరంగా పొడిగిస్తూ, అసలు విషయం నుంచి పక్కకు వెళుతుంటారు. ఇది ఇంటర్వ్యూ చేసేవారికి విసుగు తెప్పిస్తుంది. అందుకే సమాధానాలను వీలైనంత సంక్షిప్తంగా, సూటిగా చెప్పడం అలవాటు చేసుకోవాలి. అవసరమైతే వర్చువల్ ఇంటర్వ్యూ సమయంలో డెస్క్‌పై ఒక గడియారం పెట్టుకోవడం మంచిదని ఆయన సూచించారు.

### ఇంటర్వ్యూయర్‌ను అర్థం చేసుకోండి

సాధారణంగా ఇంటర్వ్యూలో ప్రతి రౌండ్ ఒక నిర్దిష్ట లక్షణాన్ని పరీక్షించడానికి రూపొందిస్తారు. ఉదాహరణకు ఒక రౌండ్ అభ్యర్థి ఏకాగ్రతను, మరొకటి క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే విధానాన్ని అంచనా వేయవచ్చు. అభ్యర్థులు ఆ విషయాన్ని గ్రహించి, దానికి అనుగుణంగా తమ సమాధానాలను మార్చుకోవాలి. ఒకవేళ ఇంటర్వ్యూ చేసేవారు ఒకే ప్రశ్నను మళ్లీ అడిగితే కంగారు పడకుండా, మీ ఆలోచనా విధానాన్ని వివరించి, అవసరమైతే స్పష్టత కోరడం మంచిది.

### స్నేహపూర్వక వైఖరి ఒక పరీక్షే

కొంతమంది ఇంటర్వ్యూ చేసేవారు కావాలనే చాలా స్నేహపూర్వకంగా, సాధారణంగా మాట్లాడతారు. దీనివల్ల అభ్యర్థులు రిలాక్స్ అయిపోయి, అజాగ్రత్తగా వ్యవహరించే ప్రమాదం ఉంది. అయితే, వారు స్నేహంగా ఉన్నప్పటికీ మిమ్మల్ని నిరంతరం అంచనా వేస్తూనే ఉంటారని గుర్తుంచుకోవాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగంలో టెక్నికల్ పరిజ్ఞానం సులభంగా లభిస్తున్నా, కంపెనీలు స్పష్టంగా ఆలోచించే, సమర్థవంతంగా కమ్యూనికేట్ చేసే, పని పూర్తిచేయగల ఉద్యోగులనే కోరుకుంటాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సలహాలపై నెటిజన్ల నుంచి విస్తృత స్పందన లభించింది. చాలామంది ఈ విశ్లేషణ వాస్తవానికి దగ్గరగా ఉందని, ముఖ్యంగా కమ్యూనికేషన్, స్మాల్ టాక్ ప్రాముఖ్యతను సరిగ్గా వివరించిందని అంగీకరించారు.

# షమీని జీరో చేశారు.. బుమ్రా లేకపోతే కప్ గెలవలేం: శ్రీకాంత్




టీమిండియా మాజీ కెప్టెన్, ప్రముఖ కామెంటేటర్ కృష్ణమాచారి శ్రీకాంత్.. భారత జట్టు బౌలింగ్ వనరులపై, 2027 ప్రపంచకప్ సన్నాహకాలపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా సీనియర్ పేసర్ మహమ్మద్ షమీని జట్టు యాజమాన్యం పూర్తిగా విస్మరించడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. గత ప్రపంచకప్‌లో హీరోగా నిలిచిన ఆటగాడిని ఇప్పుడు అనామకుడిగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. స్టార్ స్పోర్ట్స్ నిర్వహించిన ఒక చర్చా కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. "2023 ప్రపంచకప్‌లో 24 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచిన ఆటగాడు మహమ్మద్ షమీ. అలాంటి అద్భుతమైన బౌలర్‌ను యాజమాన్యం ఇప్పుడు పూర్తిగా పక్కనపెట్టడం నాకు చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది. అతడిని ఒక రకంగా ఎవరూ పట్టించుకోని వ్యక్తిగా (నోబడీ) మార్చేశారు" అని అన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత షమీ ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదని, దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా అతనికి అవకాశం ఇవ్వకపోవడం దారుణమని పేర్కొన్నాడు. అదే సమయంలో స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ప్రాముఖ్యతను శ్రీకాంత్ నొక్కిచెప్పాడు. "ప్రపంచకప్‌లో భారత్ గెలవాలంటే బుమ్రానే కీలకం. అతను జట్టులో ఉంటేనే భారత్‌కు ప్రపంచకప్ గెలిచే అవకాశం ఉంది. బుమ్రా లేకపోతే, మిగతా బౌలర్లతో ఆ ఛాన్స్ లేదు. అతను టీమిండియాకు దొరికిన ఓ అన్‌కట్ డైమండ్. ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యం" అని స్పష్టం చేశాడు. మరోవైపు యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వన్డే ఫార్మాట్‌కు సరిపోడని శ్రీకాంత్ కుండబద్దలు కొట్టాడు. "అర్ష్‌దీప్ 50 ఓవర్ల ఆటకు సరిపోడు. బంతి స్వింగ్ అయితేనే అతని బౌలింగ్ ప్రభావవంతంగా ఉంటుంది. రెండు ఓవర్ల తర్వాత స్వింగ్ ఆగిపోతే తేలిపోతాడు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లోనూ ఇదే చూశాం. మొదటి ఓవర్ అద్భుతంగా వేశాడు, ఆ తర్వాత బ్యాటర్లు అతడిని చితక్కొట్టారు" అని విశ్లేషించాడు. దక్షిణాఫ్రికా పిచ్‌లపై ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్ రాణించగలరని, వారితో పాటు ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, మొహ్సిన్ ఖాన్ వంటి యువ బౌలర్లను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించాడు.






# మధుమేహ వ్యాధిగ్రస్తులు మరచిపోయినప్పటికీ

## ఈ ఆహారాలు తినకూడదు...లేకపోతే అది ప్రాణాంతకం ...!






మధుమేహ వ్యాధిగ్రస్తులకు పోషక లక్ష్యాలు ఆరోగ్యకరమైన వ్యక్తుల లక్ష్యాలకు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఒక వ్యక్తికి డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత, వారు వారి జీవితాంతం సేకరణలో ఉండాలి. అన్ని సూక్ష్మపోషకాలను కలిగి ఉన్న ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడానికి, మధుమేహ వ్యాధిగ్రస్తులు వారు తీసుకునే ప్రతి ఆహారం గురించి జాగ్రత్తగా ఉండాలి.

చక్కని సమతుల్య ఆహారం డయాబెటిస్‌తో సంబంధం ఉన్న సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది వారి జీవన నాణ్యతను మెరుగుపర చడానికి మరియు వారి లక్షణాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. చెడు ఆహారం ఎంపికలు గుండె సమస్యలు వంటి ఇతర వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యకరమైన జీవితానికి దూరంగా ఉండవలసిన ఆహారాల గురించి ఈ వ్యాసంలో మీరు కనుగొంటారు.

### బంగాళాదుంపలు

బంగాళాదుంపలో పిండి పదార్థం అధికంగా ఉంటుంది మరియు అధిక గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉన్న ఆహారాలు డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతాయి. బంగాళాదుంపలను అధికంగా తీసుకోవడం మధుమేహం లేదా సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. అలాగే, బంగాళాదుంపలు పిండి కూరగాయల క్రిందకు వస్తాయి. అందుకే దీనిని డయాబెటిక్ డైట్ నుండి మినహాయించారు.

### మొక్కజొన్న

మొక్కజొన్న ప్రాథమికంగా తీపి కూరగాయగా పరిగణించబడుతుంది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు మరియు డైటరీ ఫైబర్ అధికంగా ఉన్నప్పటికీ, పెద్ద మొత్తంలో తినేటప్పుడు ఇది గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్ తీసుకోవడం మధు మేహానికి దారితీస్తుంది.

### అరటి

అరటిపండ్లు చాలా ముఖ్యమైన పోషకాలతో కూడిన పండు. చక్కెర తక్కువగా ఉన్నప్పటికీ, అవి పిండి పదార్థాలు. అవి డయాబెటిస్ ప్రమాదానికి కూడా దోహదం చేస్తాయి. అరటిపండ్లు మధుమేహాన్ని నిర్వహించడానికి సహాయపడతాయి, కానీ వాటి పెద్ద మొత్తం హైపోగ్లైసీమిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

### అధికంగా ప్రాసెస్ చేసిన తెల్ల పిండి

అధికంగా ప్రాసెస్ చేయబడిన తెల్లటి పిండిలో ప్రాసెస్డ్ కార్బ్స్ ఉంటాయి. అవి వేగవంతమైన శక్తిని అందించవచ్చు. కానీ అధిక ప్రాసెసింగ్ ద్వారా పోషకాలు క్షీణిస్తాయి. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే తెల్ల పిండితో చేసిన కేకులు మరియు మఫిన్లు వంటి కాల్చిన వస్తువులను మానుకోండి.




### తెలుపు బియ్యం(వైట్ రైస్)

వైట్ బ్రెడ్ మరియు వైట్ పాస్తా వంటి తెల్ల ధాన్యాలు పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అన్ని ధాన్యాలలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, తృణధాన్యాలతో పోలిస్తే అవి తెల్ల ధాన్యాలు ఎక్కువగా ఉంటాయి. డయాబెటిస్‌ను నిర్వహించడానికి మధుమేహ వ్యాధిగ్రస్తులు అధికఫైబర్ ధాన్యపు ఆహారాలకు మారాలి.

### మాంసం ఉత్పత్తులు

శరీర పెరుగుదలకు ప్రోటీన్లు చాలా ముఖ్యమైనవి. గొడ్డు మాంసం, గొర్రె మరియు సీఫుడ్ వంటి కొన్ని మాంసం ఉత్పత్తులలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. అయితే, అధిక మోతాదులో డయాబెటిస్ వస్తుంది. అయినప్పటికీ, దాని తక్కువ వినియోగం డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. బీన్స్, కాయలు మరియు చిక్కుళ్ళు వంటి మొక్కల వనరుల నుండి ప్రోటీన్లను తీసుకోండి.



### అధిక కొవ్వు ఉన్న పాల ఉత్పత్తులు

పాల ఉత్పత్తులలో కాల్షియం మరియు విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అయినప్పటికీ, కొవ్వు అధికంగా పెరుగు, పాలు, అధిక కొవ్వు జున్ను మరియు తియ్యటి పెరుగు వంటి గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది మరియు లాక్టోస్ అధికంగా ఉండటం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.



### పండ్ల రసాలు

డయాబెటిక్ ఆహారంలో పండ్లు ఒక ముఖ్యమైన భాగం. కానీ ఆ పండ్ల నుండి తయారైన పండ్ల రసాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతాయి. పండ్లను రసాలుగా మార్చినప్పుడు, వాటిలోని ఫైబర్ విచ్ఛిన్నమవుతుంది. అలాగే, జోడించిన చక్కెరలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం.

### బాటిల్స్‌లో నిల్వచేసిన ఊరగాయలు

బాటిల్ ఫుడ్స్‌లో సోడియం అధికంగా ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులలో అధిక రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ ఆహారాలకు దూరంగా ఉండాలి. అలాగే, ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించండి.

### సంతృప్త మరియు ట్రాన్స్ కొవ్వులు

వెన్న, ఫ్రెంచ్ ఫ్రైస్, బంగాళాదుంప చిప్స్, బర్గర్స్, పిజ్జా, మయోన్నైస్ మరియు అనేక ఇతర ఆహారాలు సంతృప్త మరియు ట్రాన్స్ కొవ్వులు కలిగి ఉంటాయి. వారు గుండె జబ్బులు మరియు డయాబెటిస్ సమస్యలతో ముడిపడి ఉన్నారు.

### శక్తి పానీయాలు

మార్కెట్ ఆధారిత ఎనర్జీ డ్రింక్స్‌లో కృత్రిమ స్వీటెనర్ మరియు కెఫిన్ అధికంగా ఉంటాయి. ఇవి తీసుకున్న తర్వాత చాలా కాలం ఇన్సులిన్ స్థాయిని పెంచుతాయి. డయాబెటిస్‌ను నిర్వహించడానికి దాని వినియోగాన్ని మానుకోండి.

### ఎండిన పండ్లు

ద్రాక్ష, ప్రూనే, అత్తి పండ్లను మరియు ఎండిన బెర్రీలు వంటి ఎండిన పండ్లు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో యాంటీఆక్సిడెంట్ల యొక్క గొప్ప వనరులు. అయినప్పటికీ, వాటిలో సాంద్రీకృత సహజ చక్కెరలు ఉంటాయి మరియు కేలరీలు అధికంగా ఉంటాయి. ఇవి పెద్ద మొత్తంలో




తినేటప్పుడు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతాయి.

# రైతు సేవా సెంటర్‌కు శంకుస్థాపన

గుంటూరు, సింధూరదర్శిని: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలోని పార్క్ ఆవరణలో డి.ఆర్.డి. ఏ, వెలుగు మరియు వ్యవసాయ శాఖ వారి సమన్వయంతో మండలం పరిధిలోని చిన్న మరియు సన్నకారు రైతులకు సహకారంగా ఉండేలా భట్టిప్రోలు మండలం పరిధిలోని ఎఫ్.పి.ఓ కు రాష్ట్ర స్థాయి ఎస్.ఇ.ఆర్.పి.ప్రాజెక్టు వారి ద్వారా సి.హెచ్ సి (కస్టమర్ హైరింగ్ సెంటర్)కు రూ. 15,00, 000ల నిధులు మంజూరు చేయటం జరిగింది. పై నిధులలో వ్యవసాయ యంత్ర పరికరాలు భద్రపరచు నిమిత్తం రూ 3,20,000 ల విలువతో షెడ్ నిర్మాణానికి మిగిలిన మొత్తం వ్యవసాయ యంత్ర పరికరాలు అయిన (ట్రాక్టర్, గొర్రు, తైవాన్ స్ప్రేయర్లు, వరికోత యంత్రాలు కలుపు తీసే యంత్రాలు మొదలైనవి) రైతులకు అందుబాటులో ఉంచటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించు కొని శనివారం పార్క్ ఆవరణలో గ్రామ పంచాయతీ వారు సి.హెచ్.సి సెంటర్ కు మంజూరు చేసిన స్థలంలో రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ మోటూరి పుణ్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు, వేమూరు నియోజకవర్గం రైతు విభాగం నాయకులు వేములపల్లి జగన్నాథరావు, ఎంపీడీవో ఎస్.వెంకట రమణ, మండల వ్యవసాయ అధికారి బ్రహ్మా రెడ్డి, భట్టిప్రోలు ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, ఎం.ఎస్



అధ్యక్షురాలు ఇండ్ల కుమారి, ఎఫ్.పి.ఓ అధ్యక్షురాలు దోవా ఝాన్సీ, పి.ఆర్.ఏ ఈ రామ చంద్రరావు, వేమూరు నియోజకవర్గ ఎస్.సి సెల్ నాయకులు డొక్కా రామస్వామి, స్థానిక ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ, మాజీ సర్పంచ్, జల్లి సుబ్బారావు, తెనాలి వెంకటేశ్వర్లు గ్రామస్థాయి అధికారులు, నాయకులు అర్చకులు క్రోవి రామకృష్ణ, సి సి లు నరేంద్ర, హానోక్, రజనీకుమారి, ఎం ఎస్ ఏ శిరీష, యానిమేటర్లు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



సుహానా ఖాన్ గోల్డెన్ లుక్ టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. పని విషయంలో, సుహానా ఖాన్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించిన తన తదుపరి పెద్ద ప్రాజెక్ట్ కింగ్ కోసం సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో ఆమె తండ్రి షారుఖ్ ఖాన్ తో పాటు అభిషేక్ బచ్చన్, జైదీప్ అహ్లావత్ మరియు సౌరభ్ శుక్లా నటించారు.

## వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'లో నారా రోహిత్.. ఆసక్తి రేపుతున్న ఫస్ట్‌లుక్ పోస్టర్

-వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న సినిమాలో చేరిన నారా రోహిత్
-నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్ విడుదల చేసిన చిత్ర బృందం
-ఈ చిత్రంలో పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్న రోహిత్
-అక్టోబర్ 2న సినిమాను విడుదల చేయనున్నట్లు నిర్మాతల ప్రకటన




విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంపై ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో డైనమిక్ యాక్టర్ నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించింది. నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఆయనకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో.. "డైనమిక్ నారా రోహిత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. చూాఖ47 ప్రాజెక్టులోకి మీకు స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నాం" అని పోస్ట్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో నారా రోహిత్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌ను బట్టి చూస్తే, ఆయన ఈ చిత్రంలో ఒక పోలీస్ అధికారి పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ చిత్రానికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 –ూాఖ 47' అనే వినూత్నమైన టైటిల్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ఖరారు చేశారు. అప్పట్లో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో వెంకటేశ్ రోడ్డు మధ్యలో చిరునవ్వుతో నిలబడి ఉన్న లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. వెంకటేశ్ ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోగా ఇప్పుడు తన ఫేవరెట్ దర్శకుల్లో ఒకరైన త్రివిక్రమ్‌తో జత కట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

నిజానికి త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా నటిస్తున్న పూర్తిస్థాయి చిత్రం ఇదే మొదటిది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా రాకపోయినా వెంకటేశ్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రానికి త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఆ సినిమా విజయంలో ఆయన సంభాషణలు కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు నేరుగా ఆయన దర్శకత్వంలోనే సినిమా వస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. గత ఏడాది ఆగస్టులో ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగ్గా, ఈ బుధవారం నుంచి అధికారికంగా షూటింగ్ ప్రారంభం కానుంది. చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. నారా రోహిత్ చేరికతో సినిమా తారాగణం మరింత బలంగా మారింది.

## మంచి పాత్రల కోసమే వేచి చూస్తున్నా.. పెళ్లికి కూడా తొందరలేదు: నిధి అగర్వాల్



సినిమా అవకాశాల కోసం తాను ఎప్పుడూ తొందరపడనని... జీవితంలో సినిమాలైనా, పెళ్లయినా దేనికీ హడావుడి పడేది లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేసింది. మంచి కథలు, అర్థవంతమైన పాత్రల కోసమే తాను వేచి చూస్తున్నానని తెలిపింది.

'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మళ్లీ నటించకపోవడానికి సరైన ప్రాజెక్ట్ రాకపోవడమే కారణమని చెప్పింది. నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్యానించింది.

పవన్ కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిధి తెలిపింది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్లే తమిళ సినిమాలకు కాస్త దూరమయ్యానని పేర్కొంది. వృత్తిపరంగా తాను ఎంతో కష్టపడతానని, అయితే మిగతా విషయాల్లో చాలా సోమరినని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే తనది చాలా సున్నితమైన మనస్తత్వమని, అందుకే భావోద్వేగాలను బయటకు చూపించనని తెలిపింది.

ప్రస్తుతం మరో రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వాటి వివరాలు వెల్లడిస్తానని నిధి చెప్పింది. ఇకపోతే ఆమె త్వరలోనే 'మిరాయ్' పార్ట్-2 తో పాటు హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్' చిత్రాల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 2027లో బిగ్ ఫైట్.. కలెక్షన్ల కంటే రికవరీపైనే అసలు టెన్షన్!



రెగ్యులర్ రిలీజ్ క్యాలెండర్ కాదు. ఇప్పటికే అనౌన్స్ చేసిన ప్రాజెక్టులను పరిశీలిస్తే, నెక్స్ట్ ఇయర్ పాన్ ఇండియా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని రూపొందుతున్న భారీ సినిమాల సంఖ్య గణనీయంగా కనిపిస్తోంది. తెలుగు, హిందీ సినీ పరిశ్రమలకు చెందిన స్టార్ హీరోలు, అగ్ర డైరెక్టర్లు, వందల కోట్ల పెట్టుబడులతో సిద్ధమవుతున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఒకదానితో ఒకటి పోటీ పడేందుకు రెడీ అవుతున్నాయి. అయితే ఈ పోటీలో ఎవరు ఎక్కువ కలెక్షన్లు సాధిస్తారు? అనేది మాత్రమే కాదు. ఎవరు తమ పెట్టుబడిని సేఫ్ గా రికవర్ చేసుకుంటారు? అనే ప్రశ్నే ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో మెయిన్ డిస్కషన్ గా మారుతోంది. కంటెంట్ రిచ్ ప్రొడ్యూసర్ గా ూఖచీ కొత్త బ్రాండ్ 2026లో పెద్ద సినిమాలపై భారీ అంచనాలు ఏర్పడినా, వాటిలో కొన్ని మాత్రమే ఆశించిన స్థాయిలో కమర్షియల్ సక్సెస్ ను అందుకోగలిగాయి. స్టార్ పవర్ ఒక్కటే సరిపోదని, ఆడియన్స్ స్ట్రాంగ్ కంటెంట్‌కు మాత్రమే రెస్పాండ్ అవుతున్నారని ఈ ఇయర్ రిజల్ట్స్ స్పష్టంగా తెలియచేశాయి. అదే కారణంగా 2027పై ఆశలు పెరిగినా, ఆ ఆశలతో పాటు ప్రెజర్ కూడా అంతే స్థాయిలో పెరుగుతోంది. నెక్స్ట్ ఇయర్ రిలీజ్ షెడ్యూల్ ను పరిశీలిస్తే పాన్ ఇండియా బ్రాండ్‌తో రిలీజ్ కానున్న సినిమాలు వరుసగా కనిపిస్తు న్నాయి. టాలీవుడ్ నుంచి భారీ అంచనాల మధ్య రానున్న స్పిరిట్, వారణాసి ప్రాజెక్టులు, బాలీవుడ్ నుంచి సల్మాన్ ఖాన్- వంశీ పైడిపల్లి మూవీ, ఫోర్స్3, రాయామణ2, మహావతార్ పరశురామ్ లాంటి ప్రతిష్ఠాత్మక సినిమాలు, ఇప్పటికే సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీల సీక్వెల్స్ అన్నీ ఒకే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రావడం మార్కెట్‌ను మరింత పోటీగా మార్చనుంది. ముఖ్యంగా ఒకే నెలలో లేదా తక్కువ గ్యాప్ తో రిలీజయ్యే సినిమాలకు థియేటర్ల లభ్యత, ప్రీమియం స్క్రీన్ల కేటాయింపు, అడ్వాన్స్ బుకింగ్స్, ఓవర్సీస్ మార్కెట్ వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ రిస్క్ భారీ బడ్జెట్ సినిమాలదే. నిర్మాణ వ్యయం పెరగడం మాత్రమే కాదు, రిలీజ్ కు ముందే డిజిటల్, శాటిలైట్, ఓవర్సీస్ హక్కుల ద్వారా భారీ బిజినెస్ చేయాల్సిన అవసరం కూడా ఉంటుంది. సినిమా ఆశించిన స్థాయిలో ఓపెనింగ్స్ సాధించకపోతే రికవరీపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. మరోవైపు, క్లాష్‌లు కూడా నిర్మాతలకు పెద్ద పరీక్షగానే మారవచ్చు. ఒకే ఆడియన్స్ ను టార్గెట్ గా చేసుకున్న రెండు భారీ సినిమాలు ఒకే సమయంలో వస్తే, కలెక్షన్లతో పాటు స్క్రీన్ షేరింగ్‌పైనా ఎఫెక్ట్ తప్పదు. భారీ విజన్‌తో సినిమాలు తెరకెక్కిస్తున్న డైరెక్టర్లు, పాన్ ఇండియా ఇమేజ్ కలిగిన హీరోలు, భారీ స్థాయిలో రిలీజయ్యే సినిమాలు.. ఇవన్నీ కలిపి మార్కెట్‌ను మరింత ఉత్కంఠభరితంగా మార్చనున్నాయి. అయితే ఎవరెన్ని ప్లాన్స్ వేసినా చివరికి గెలిచేది స్టార్ ఇమేజ్ కాదు, కంటెంట్‌కు ఆడియన్స్ ఇచ్చే రెస్పాన్సే అని ట్రేడ్ విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. అందుకే 2027ను కేవలం స్టార్ హీరోల పోటీగా చూడడం కంటే, భారతీయ సినీ పరిశ్రమ బిజినెస్ మోడల్‌కు కీలకమైన పరీక్షగా చూడాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారీ పెట్టుబడులు, భారీ అంచనాలు, పాన్ ఇండియా రిలీజ్‌లు, క్లాష్‌లు.. ఈ నాలుగు అంశాల మధ్య నిలబడి బాక్సాఫీస్ వద్ద ఎవరు నిజమైన విజేతగా నిలుస్తారన్నది వచ్చే ఏడాది అత్యంత ఆసక్తికరంగా మారనుంది.

## సూర్య చేసింది తెలుగు సినిమా కాదు



తమిళ హీరోలు తమ సినిమాల ప్రమోషన్ కోసం తెలుగు రాష్ట్రాలకు వచ్చినపుడల్లా.. తెలుగులో సినిమా చేయాలనుందని.. త్వరలోనే చేస్తామని అంటూనే ఉంటారు. ఐతే ఆ మాట నిలబెట్టుకున్న వాళ్లు తక్కువమంది. తెలుగులో ఇక్కడి స్టార్లతో సమానంగా ఫాలోయింగ్ సంపాదించిన సూర్య.. 'రక్తచరిత్ర-2'లో విలన్ పాత్ర చేశాడే తప్ప హీరోగా మాత్రం ఇక్కడ సినిమా చేయలేదు. ఐతే వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో ఆ కోరిక తీరిపోతోందని అంతా అనుకున్నారు. కానీ ఇది అందరూ అనుకుంటున్నట్లుగా తెలుగు సినిమా కాదని.. డబ్బింగ్ సినిమా అని వెంకీ అట్లూరి క్లారిటీ ఇచ్చాడు. తాను ఇంతకు ముందు ధనుష్‌తో తీసిన 'సార్' చిత్రాన్ని ఒకేసారి తెలుగులో, తమిళంలో తెరకెక్కించామని.. కానీ 'విశ్వనాథ్ అండ్ సన్స్'కు మాత్రం అలా చేయలేదని చెప్పాడు వెంకీ. ఈ సినిమాను తమిళంలోనే తీసి తెలుగులోకి డబ్ చేసినట్లు వెల్లడించాడు. ఉద్దేశ్యపూర్వకంగానే ఇలా చేశామని.. సూర్యతో తాను ప్రాపర్ తమిళ సినిమా తీయాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశానని వెంకీ తెలిపాడు. ఇక 'కరుప్పు' సినిమా టైంలో ఇది సూర్య కమ్ బ్యాక్ అని పేర్కొనడం పట్ల వెంకీ అభ్యంతరం వ్యక్తం చేశాడు. '24' సినిమా తెలుగులో చాలా బాగా ఆడిందని, ఇక్కడది సూపర్ హిట్ అని.. ఆకాశం నీ హద్దురా, జై భీమ్ చిత్రాలకు ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన వచ్చిందని.. ఓటీటీలో రిలీజైనంత మాత్రాన అవి సక్సెస్ ఫుల్ సినిమాలు ఎలా కాకుండా పోతాయని అతనన్నాడు. తన చివరి రెండు సినిమాలు సార్, లక్కీ భాస్కర్ సీరియస్‌గా వెళ్లాయని.. సూర్యతో ఒక సంతోషకరమైన ఫ్యామిలీ సినిమా తీయాలన్న ఉద్దేశంతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' కథను ఎంచుకున్నానని వెంకీ తెలిపాడు. తన తొలి సినిమా తర్వాత వరుసగా రెండు చిత్రాలు నిరాశపరిచాయని.. అయినా నిర్మాత నాగవంశీ తనను నమ్మి పెద్ద బడ్జెట్లలో సార్, లక్కీ భాస్కర్ లాంటి సినిమాలు తీయడం చిన్న విషయం కాదని, ఇందుకు ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని వెంకీ వ్యాఖ్యానించాడు.

Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662